## గౌరారంలో ఇంటింటికి బిజెపి

**వర్గల్, జూలై 2 (ప్రభాతవార్త):**
వర్గల్ మండలం గౌరారం గ్రామంలో ఆదివారం బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం మహిపాల్‌యాదవ్, బూత్ అధ్యక్షుడు ప్రశాంత్‌గౌడ్, యాదగిరిల ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి స్వల్పకాలిక విస్తారక్ ఆనందన్‌జీ హాజరై బూత్ స్థాయి కార్యకర్తలతో సంభాషించి బూత్ కమిటీల వివరాలు, బూత్ స్థాయిలో జరిగే కార్యక్రమాల నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం చేపట్టిన ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీరామ్ శ్రీకాంత్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి శక్తి కేంద్ర ఇన్‌ఛార్జి పంపరి రమేష్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి శివకుమార్, బిజెవైఎం మండల అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, బిజెవైఎం మండల కార్యదర్శి సాయియాదవ్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి పాండు, గౌరారం నాయకులు ఎల్కంటి మధుసూదన్‌రెడ్డి, శ్రీకాంత్‌చారి, రాము, నవీన్‌యాదవ్, కుమార్, ఎన్నెల్లి ఎల్లం, కొండ బాబు తదితరులు పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## ముద్దాపూర్ సర్పంచ్ తూం ఉమ మృతి

**కొండపాక, జూలై 2, ప్రభాతవార్త :** అనారోగ్యంతో ముద్దాపూర్ సర్పంచ్ తూం ఉమ(60) ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, రైతుబంధు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్, పార్టీ మండల అధ్యక్షుడు నూనె కుమార్, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ ర్యాగల దుర్గయ్య, సర్పంచులు అమ్ముల రమేష్, బచ్చలి మహిపాల్, దమ్మక్కపల్లి మల్లేశం, పిడిశెట్టి శ్రీనివాస్, సంతోష్‌రెడ్డి, లక్ష్మిరాజయ్య, నాయకులు మంచాల కనకరాములు, అరుట్ల కనకయ్య, బడేకోల్ నర్సింలు, పొల్కంపల్లి నరేందర్, రాజు, నాగరాజు, పల్లె బాబు, రిప్పల స్వామి, మల్లం ఐలయ్య, ఉపేందర్, అంత్య కమిటీ సభ్యులు రమేష్‌రెడ్డి, తూం మహేందర్, ప్యాక్స్ వైస్ చైర్మన్ అమరేందర్ ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. కాగా మృతురాలి భర్త తూం అంజిరెడ్డి రెండు పర్యాయలు కుకునూరుపల్లి సర్పంచ్‌గా, ఉమ్మడి కొండపాక మండలానికి జడ్పీటిసిగా పని చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్పంచ్ ఉమ మరణం పార్టీకి తీరని లోటన్నారు. ఆమె గ్రామానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.



పాత బస్టాండువద్ద నిరసన వ్యక్తంచేస్తున్న మహిళా కాంగ్రెస్ నాయకులు

## సామాన్యుల నడ్డివిరుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కూరగాయలతో నిరసన

**సిద్దిపేట రూరల్, జూలై 2, ప్రభాతవార్త:** ఇటు నిత్యావసర సరుకుల ధరలు అటు కూరగాయల ధరలు రోజురోజుకూ పెరిగిపోతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని డీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) మండిపడ్డారు. మహిళా కాంగ్రెస్ అధ్వర్యంలో అదివారం జిల్లా కేంద్రం లోని పాత బస్టాండు వద్ద బైటాయించి కూరగాయలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిగిపోతున్న ధరలతో సామాన్యులు ఇబ్బందులుపడుతున్నా ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు లేద న్నారు. కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపన్నుల కొమ్ముకాసేలా చూస్తు న్నాయి తప్ప పేదల కష్టాలను పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే సిఎం కెసిఆర్ మాత్రం పక్క రాష్ట్రాలు పట్టుకుని తిరుగుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోక పోవడం సరికాదన్నారు. వెంటనే ప్రభుత్వాలు స్పందించి పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతోపాటు కూరగాయల ధరలను తగ్గేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవడానికి సిద్దంగా ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుం దన్నారు. కార్యక్రమంలో నాయకులు మార్క సతీష్‌గౌడ్, గయాజుద్దీన్, మధు,స్వప్న, రమా, రజిత, నర్సవ్వ, లలిత, భాగ్యలక్ష్మి, సరోజనా, లక్ష్మి, కమలమ్మ, శ్యామల, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి బిజెపి పాలనపై అవగాహన

### -పాల్గొన్న తమిళనాడు నాయకురాలు జయంతి



కొల్చారంలో మహా సంపర్క్ అభియాన్‌లో పాల్గొన్న జయంతి

**కొల్చారం, జులై 2, ప్రభాతవార్త:** మండలంలో మేరా బూత్ సబసే మజ్బూత్ సంస్థగల విషయాలపై మండల నాయకులతో తమిళనాడుకు చెందిన భారతీయ జనతా పార్టీ నాయకురాలు జయంతి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. పార్టీ నాయకులతో సమావేశం అనంతరం కొల్చారంలో బిజెపి మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఇంటింటికి చేరుకుని కేంద్ర ప్రభుత్వం 9 సంవత్సరాలలో అమలుచేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన,చేపడుతున్న అభివృద్ధి కార్య క్రమాలపై కరపత్రాలు అందించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దయాకర్‌గౌడ్, ప్రధాన కర్యాదర్శి రాజేందర్‌గౌడ్, మెదక్ జిల్లా ఐటీ సోషల్ మీడియా కో-కన్వీనర్ భాస్కర్, బూత్ అధ్యక్షులు అనిల్, సంతోష్, నాయకులు భూమేష్, సృజన్, హరీష్, నవీన్, కిట్టు గౌడ్, దుర్గా ప్రసాద్ గౌడ్, చక్రధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు నరేంద్రమోడీ పథకాలు

### ఆనంద్ కృష్ణరెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, నినాదాలు



ఇంటింటికి బిజెపి పథకాలను ప్రచారం చేస్తున్న బిజెపి నాయకులు

**పటాన్‌చెరువు, జులై 2, ప్రభాతవార్త:** నరేంద్రమోడీ పథకాలను, అభివృద్ధి పనులను తీసుకెళ్లేందుకు బిజెపి పార్టీ నాయకులు శనివారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని హనుమాన్ మందిర్ నుండి కొత్త బస్ స్టాండ్ వద్దకు మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణరెడ్డి ఆధ్వర్యంలో మేరా బూత్ సబ్సే మస్బుత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్ణాటక రాష్ట్రం నుండి వచ్చిన తెలంగాణ విస్తరక్ రవి జవాలగి హాజరయ్యారు. ప్రధాని మోడీ గత 9 ఏళ్ల నుండి అభివృద్ధి కార్యక్రమాల గురించి మరియు ప్రవేశపెట్టిన పథకాలను వివరించి కరపత్రాలను అందజేశారు. అదేవిధంగా నరేంద్ర మోడీ సపోర్టుగా వారి ఫోన్ నుండి మిస్డ్‌కాల్ ఇప్పించి బూతుల్లో పార్టీ బలోపేతం చేయాలని ప్రతి యొక్కరిని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ టి.సాయికిరణ్‌రెడ్డి, సీనియర్ నాయకులు టి.రవీందర్‌రెడ్డి, జి.రాఘవేంద్రరెడ్డి, ఉదయ్‌కిరణ్, బాల్‌సింగ్, సమ్మయ్య, రోహిత్‌సింగ్, రాజు, జిల్లా మహిళా కార్యవర్గ సభ్యురాలు టి.మేఘనరెడ్డి, బొల్లారం మున్సిపల్ మహిళా మోర్చా అధ్యక్షురాలు డి.స్రవంతి నరసింహారెడ్డి, శక్తి కేంద్రం ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలి ఉప సభాపతిని కలిసిన రాజు

**సదాశివపేట, జులై 2, ప్రభాతవార్త:** శాసన మండలి ఉప సభాపతి, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండ ప్రకాశ్ ముదిరాజ్‌ను బిఆర్‌ఎస్ నాయకులు, ముదిరాజ్‌సంఘ జిల్లా అధ్యక్షులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు ఆదివారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర మంత్రుల నివాస సముదాయంలో కలుసుకుని పలువిషయాలపై చర్చించుకున్నారు. కార్య క్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ కార్యదర్శి పల్లె బోయిన అశోక్‌ముదిరాజ్, పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.



శాసన మండలి ఉప సభాపతిని కలిసిన పులిమామిడి రాజు

# బిల్లులు చెల్లిస్తారా.. రెవెన్యూ యాక్ట్ పెట్టమంటారా?

**జహీరాబాద్, జులై 2, ప్రభాతవార్త:**
చెరుకు రైతులకు చెల్లించాల్సిన బకాయి బిల్లులు 12కోట్ల 5లక్షల రూపాయలను వెంటనే చెల్లించాలని ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ట్రైడెంట్ కర్మాగార అధికారులకు సూచించారు. ఆదివారం హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, రాష్ట్ర షుగర్ కేన్ కమిషనర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, జిల్లా ఎస్పీ రమణకుమార్‌తో కలిసి బకాయి బిల్లులపై ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ జహీరాబాద్ మండలంలోని కొత్తూర్(బి) గ్రామంలోని ట్రైడెంట్ చక్కర కర్మాగారానికి రైతులు చెరుకు తోలి నెలలు గడుస్తున్నా సకాలంలో బిల్లులు చెల్లించకపోవ డం ఏమిటని ప్రశ్నించారు. గతంలో నిర్వహించిన సమావేశంలో జూన్ 25వ తేదీలోగా రైతులందరికి బకాయి బిల్లులు చెల్లిస్తామని పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. కర్మాగారంలో విధులు నిర్వహించిన ఉద్యోగులకు సైతం డబ్బులు చెల్లించకుంటే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు పూర్తి స్థాయి లో బిల్లులు ఎప్పటివరకు చెల్లిస్తారో లిఖిత పూర్వకం గా పేర్కొనాలని ఆదేశించారు. సకాలంలో బకాయి

### కేన్ కమిషనర్‌ను ప్రశ్నించిన ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు



మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

బిల్లులు చెల్లించకుంటే రెవెన్యూ యాక్ట్ ప్రకారం కర్మాగారం ఆస్తులను వేలం వేసి రైతులకు బకాయి బిల్లులు చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. చెరుకు రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులకు బకాయిలు చెల్లించ కుండా ఇబ్బందులకు గురిచేస్తే కర్మాగారం లైసెన్స్‌ను రద్దుచేసి జోన్‌ను ఎత్తివేయాల్సి వస్తుందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, సంగారెడ్డి జిల్లా షుగర్ కేన్ అధికారి రాజ శేఖర్, ఆర్‌డిఓ వెంకట్‌రెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ పెంటా రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యర్థులు రాజకీయాలకు నా కుటుంబాన్ని వాడుకుంటున్నారు

### ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

**చేర్యాల, జులై 2, ప్రభాతవార్త :**
చేర్యాల పట్టణంలోని రజకుల అరాధ్య దైవం మడేలయ్య అలయ ప్రాంగణంలో ఉన్న మత్తిడి కాలువ పైకప్పు వేసేందుకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సొంత నిధులు ఎస్‌ఏఫ్ నుంచి రూ. 20 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. అనంతరం పనులను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మడేలయ్య దేవాలయానికి వారం రోజులలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తానని, మున్సిపల్ పాలకవర్గం మడేలయ్య గుడికి సీసీ రోడ్డు నిర్మాణం కోసం అంచనా వ్యయం వివరాలు అందిస్తే వెంటనే సీసీ రోడ్డు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి హామీ ఇచ్చారు.

**కొమ్మూరి నిన్ను ప్రజలు చీకొట్టారు**

అంధ్ర పాలకుల మోకాళ్ల దగ్గర తెలంగాణ ఉద్య మాన్ని తాకట్టు పెట్టిన ఘనుడు కొమ్మూరు ప్రతాప్ రెడ్డి అని పూటకో పార్టీ రోజుకో కండువా వేసుకొని తిరిగే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని నియోజకవర్గ ప్రజలు నమ్మేస్థితిలో లేరని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో 30 వేల పైచిలుకు ఓట్లతో గెలిచిన నిన్ను నియోజకవర్గం లో ప్రజలు చీకొట్టి ఓడించారని తెలిపారు. అలాంటి నువ్వు నాపై అసత్య అరోపణలు చేసినంత మాత్రాన నిన్ను ప్రజలు ఎవరూ నమ్మరని త్వరలోనే ప్రజలు నీకు తగిన రీతిలో బుద్ధి చెబుతారని అన్నారు.

**త్వరలోనే నీ అక్రమాలు బయటపెడతా**

చేర్యాల పట్టణంలో దాదాపు 33 ఎకరాల వెంచర్ చేసి ప్రభుత్వానికి ఇవ్వాల్సిన 3 ఎకరాల 30 గుం టల భూమిని మింగిన ఘనుడు కొమ్మూరు ప్రతాప్ రెడ్డి అని అన్నారు. ఇప్పుడున్న పెట్రోల్‌బంక్ భూమి కూడా చుంచనకోటగ్రామానికి చెందిన వెల్ది లింగయ్య అనే వ్యక్తి నుంచి చేర్యాల పట్టణానికి చెందిన తడక లక్ష్మణ్ అనే వ్యక్తులను బెదిరించి పెట్రోల్ బంక్ నిర్మించిన స్థలాన్ని అక్రమంగా తీసుకు న్నారని త్వర లో విడతల వారిగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి బాగోతాలను బయటపెడుతానని తెలి పారు. నాబిడ్డ పట్టా భూమిని చేర్యాల పట్టణ ప్రజల కోసం ఇచ్చింది ఇదేభూమిని గతంలో పట్టణ ప్రజలు మీరు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కొనుగోలు చేసి పట్టణ ప్రజలకు ఇవ్వాలని మీ ఇంటికి వచ్చి అడిగితే వారిని నాకేంతీట కొనడానికి అని మీరు అన్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు.

తెలంగాణ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టి విక్రమార్క పాదయాత్ర జనగామ నియోజకవర్గంలో జరిగిన సమయంలో భట్టి విక్రమార్క నిన్ను దగ్గరికి కూడా రానీయలే దన్నారు. నవ్వు ఏ పార్టీలో ఉన్నావో ఇప్పటికైనా తెలుసుకో పూటకో పార్టీ మారతావు కాబట్టే భట్టి విక్రమార్క నిన్ను దగ్గరికి రానీయలేదు అన్నారు. నా పై అరోపణలు, విమర్శలు చేసే కనీస నైతిక హక్కు నీకు లేదని మండిపడ్డారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంకుగారి స్వరూపరాణి, రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి శివగారి అంజయ్య, వైస్ ఎంపిపి తాండ్ర నవీన్‌రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చేర్యాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తదితరులు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు నాగరాజు

## ఖమ్మం సభతో బిఆర్‌ఎస్‌కు ఓటమి భయం పట్టుకుంది

### డిసిసి ప్రధాన కార్యదర్శి నాగరాజుయాదవ్

**సిద్దిపేట రూరల్, జూలై 2, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో అన్ని వర్గాలను మోసం చేస్తున్న ఘనత బిఆర్‌ఎస్ సర్కార్‌కే దక్కుతుందని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొండపాక విజయ్‌లు అన్నారు. అదివారం అయన సిద్దిపేటలో విలేకరులతో మాట్లాడారు. ఖమ్మం జనగర్జన సభతో బిఆర్‌ఎస్‌కు ఓటమి భయం పట్టుకుందన్నారు. ఎన్నికల సమయంలో చేత గానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన ఘనత బిఆర్‌ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. బిఆర్‌ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు పేదలకు ఒరగబెట్టిందేమిలేదన్నారు. ఖమ్మం జనగర్జన సభకు అన్ని రకాల అనుమతులు ఇచ్చి పోలీసులతో వాహనాలు అడ్డుకోవడం సరికాదన్నారు. రాబోయే రోజుల్లో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలువడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు ఉడుత జయంత్, సందబోయిన పర్శరామ్, వడ్ల కొండా రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే

**పటాన్‌చెరువు, జులై 2, ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ నాయకత్వంలో కుల వృత్తుల ఆర్థికాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పాశమైలారం గ్రామంలో ఏర్పాటు చేసిన కుమ్మరుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవృత్తుల సంక్షేమానికి ప్రభుత్వం బీసీ బంధు పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పటాన్‌చెరువు నియోజకవర్గంలో కుల వృత్తుల సంక్షేమానికి ఎల్లప్పుడు అండగా నిలు స్తున్నామని తెలిపారు. సొంత నిధులతో వివిధ కులాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే నెలలో కుమ్మరుల కోసం 500 గజాల స్థలంలో మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ తగు ప్రాధాన్యత కల్పిస్తామని హామీనిచ్చారు. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న సీఎం కేసీఆర్‌ను ప్రతి ఒక్కరు నిండుమనస్సుతో ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పటాన్ చెరువు మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, గ్రామ సర్పంచ్ కృష్ణయాదవ్, నాయకులు వెంకటరెడ్డి, కుమ్మరి సంఘం ప్రతినిధులు మల్లేష్, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, గ్రామ ప్రజాప్రతినిధులు, కుమ్మరులు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

# ప్రభుత్వం రెండో వేతన సవరణ సంఘం వేసి ఐఆర్ ప్రకటించాలి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏర్పాటు చేసిన మొదటి వేతన సవరణ సంఘం గడువు ముగిసినందున ప్రభుత్వం వెంటనే రెండో వేతన సవరణ సంఘం వేసి ఐఆర్ ప్రకటించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు ఊడెం రఘు వర్దన్‌రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని శిశు మందిర్‌లో అదివారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఇయన పాల్గొని మాట్లాడారు. ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వంగా చెబుతున్నటువంటి తెలంగాణ ప్రభుత్వం కాలయాపన లేకుండా కమిటీ వేసి వేతన సవరణ చేయాలన్నారు. మొదటి పిఆర్‌సి సమయంలో కమిటీ వేసినప్పటికీ నివేదికవచ్చి వేతన సవరణ చేయడానికి దీర్ఘకాలక తీసుకుందన్నారు. దీంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆర్థికంగా తీవ్ర నష్టాన్ని ఎదుర్కొవల్సి వచ్చిందన్నారు. వెంటనే ప్రభుత్వం పిఆర్‌సి కమిటీ వేయడంతోపాటు ఐఆర్ ప్రకటిస్తే ఉద్యోగ, ఉపాధ్యాయులకు మేలు జరుగుతుంద న్నారు. కాలయాపన చేయడం వల్ల మొదటి పిఆర్‌సి బకాయలు రెండో పిఆర్‌సి ప్రారంభం కాలం నాటికి కూడా ప్రభుత్వం చెల్లించలేదన్నారు. కోర్టులో ఉన్న పదోన్నతులు, బదిలీల అంశంలో చొరవ తీసుకొని పదోన్నతులు, బదిలీలు చేపట్టేలా చర్యలు తీసుకోవా లన్నారు. అనేక మంది ఉపాధ్యాయులు ఏ విధమైన పదోన్నతులు లేకుండా పదవీ విరమణ చేయాల్సి వస్తుందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి మాట్లాడుతూ పాఠశాలలు ప్రార ంభమై నెల రోజులు గడిచినప్పటికీ విద్యారంగ సమస్యలు పరిష్కరించ డంలో ప్రభుత్వం విఫలమవుతుందన్నారు. సమావేశంలో సంఘం నాయకులు మొలంకుల శ్రీనివాస్, గడీల శ్రీకాంత్, వీరేశం, హరిప్రసాద్‌గౌడ్, రాముక్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఊడెం రఘు వర్దన్‌రెడ్డి




మాట్లాడుతున్న రఘువర్దన్‌రెడ్డి



బీడెకన్నలో బోనాలు ఊరేగిస్తున్న దృశ్యం

## బీడెకన్నెలో బోనాల ఊరేగింపు

**ఝరాసంగం, జులై 2, ప్రభాతవార్త:** మండలంలోని బీడెకన్నె గ్రామం లో ఆదివారం బోనాల ఉరేగింపు కార్యక్రమం నిర్వహించారు. వర్షాలు సకాలంలో కురవాలని, పంటల దిగుబడి పెరిగి అన్నదాతలు ఆర్థికంగా స్థిరపడాలని, గ్రామ సుభిక్షంగా ఉండాలని వేడుకుంటూ భక్తి శ్రద్ధలతో బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంజీవ రావు, ఉప సర్పంచ్ జగన్, నాయకులు ఈశ్వరయ్య పాటిల్, లక్ష్మీనారాయణ, ఖాసిన్నత్ పాటిల్, దత్తు పాటిల్, సాయిరెడ్డి, గొల్ల రాములు, పూజారి శంకర్‌స్వామి, యంయంపి దేవదాస్, ఎన్ రాజు, ముస్తఫా, శంకర్‌రెడ్డి తదితరులు పాలొత్గన్నారు.

## రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

**కొండపాక, జూలై 2, ప్రభాతవార్త :** లకుడారం స్టేజి రాజీవ్ రహదారి నుండి తపస్‌పల్లి వరకు కొత్త బిటి రోడ్డుకు నిధులు మంజూరి చేయాలని అర్థిక, వైద్య అరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును ఎంపిటిసిల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ కలిసి అదివారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా స్పందించిన మంత్రి పచాయతీ రాజ్ ఎస్ఈకి సిపారస్ చేస్తు ఫోన్‌లో మాట్లాడి పనులకు సంబంధించిన ప్రపోజల్స్ త్వరగా పంపిచాలని అదేశించినట్లు అయన తెలిపారు. ఈ సందర్భంగా దేవి రవీందర్ మాట్లాడుతూ రైల్వే లైన్ నిర్మాణానికి, తపస్‌పల్లి రిజర్వాయ్ కాలువ నిర్మాణానికి సంబంధించి హెవి వాహనలు వెళ్లడం వల్ల లకుడారం రోడ్డు పూర్తిగా ద్వంసమైందని అయన తెలిపారు. ద్వంసమైన రోడ్డుకు నిధులు మంజూరి చేయాలని మంత్రికి విన్నవించినట్లు అయన వివరించారు. అదే విధంగా కొండపాకలోని ఎస్సీ బాలుర హస్టల్ శిధిలావస్తకు చేరుకోవడంతో అద్దె భవనాల్లో హస్టల్ నడిస్తున్నరని మంత్రికి కొండపాక గ్రామానికి చెందిన మంచాల కనకరాములు, అరుట్ల కనకయ్య వినతి పత్రం అందించి కోరారు. స్పందించిన మంత్రి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను అదేశించినట్లు వారు తెలిపారు.

## బిఆర్‌ఎస్ పాలనలో పల్లెలు అభివృద్ధి

**కొండపాక, జూలై 2, ప్రభాతవార్త :** బిఆర్‌ఎస్ పాలనలో పట్టణ ప్రాంతలకు ధీటుగా పల్లెలు కుడా అభివృద్ధి చెందుతున్నయని మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అన్నారు. అదివారం దర్గా గ్రామంలో రూ॥ 3 లక్షల సిడిసి నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ పొడిశెట్టి శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఅర్‌ఎస్ అధికారంలోకి వచ్చాక గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. రైతులకు సాగు నీరు, మహిళలకు తాగు నీరు అందిస్తు ప్రజల మనస్సులో సీఎం కెసిఆర్ నిలిచిపోయడన్నారు. వచ్చె ఎన్నికల్లో కెసిఆర్‌కు లక్ష ఒట్ల మోజార్టీని ఇవ్వడానికి మనమంత కృషి చేద్దామని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మైలారం శ్రీనివాస్, ఉప సర్పంచ్ అంజనేయులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



దర్గాలో రోడ్డు పనుల ప్రారంభానికి భూమి పూజ చేస్తున్న నాయకులు

## ఊరేసుకుని యువకుడి ఆత్మహత్య

**సిద్దిపేట రూరల్, జూలై 1, ప్రభాతవార్త :** సిద్దిపేట శివారులోని పద్మ నాయక ఫంక్షన్‌హాల్ సమీపంలో ఓయువకుడు ఊరేసుకుని అత్మహత్య చేసు కున్న సంఘటన అదివారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లికి చెందిన నజీర్ ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. కాగా సిద్దిపేట శివారు పద్మనాయక ఫంక్షన్ హాల్ సమీపంలో ఊరివేసుకున్నట్లు చుట్టుపక్కలవారు గుర్తించి కుటుంబీ కులకు సమాచారం అందించారు. నజీర్ కొంతకాలంగా అనారోగ్య సమస్య లతో బాధపడుతున్నాడని తెలిపారు. స్వర్గీయ ఎమ్మెల్యే సోలిపేట రామ లింగారెడ్డి వద్ద చాల కాలంగా వ్యక్తిగత సహాయకుడిగా పనిచేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా బాధిత కుటుంబీకులను సోలిపేట సుజాత, సోలిపేట సతీష్‌రెడ్డి, బిఆర్‌ఎస్ పార్టీ తొగుట మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి పరామర్శించారు. నజీర్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## అత్యాచారం కేసులో నిందితుడి రిమాండ్ : ఎసిపి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం పెంచుకొని యువతిని ప్రేమ పేరుతో శారీరకంగా వాడుకొని మోసం చేసిన ఓ పార్టీ నాయకునిపై అత్యాచారం కేసు నమోదు చేసినట్లు సిద్దిపేట ఏసీపీ చల్లా దేవరెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో అదివారం త్రీటౌన్ సీఐ భానుప్రకాష్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని రంగధాంపల్లికి చెందిన మల్లం శ్రీనివాస్ ఓ పార్టీలో జిల్లా సోషల్ మీడియా కో-కన్వీనర్ గా పనిచేస్తున్నారని తెలిపారు. సంవత్సరం క్రితం తన సమీప గ్రామానికి చెందిన ఓ యువతిని ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం చేసుకొని రోజు ఫోన్లు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ చేస్తూ ప్రేమించమని వేధించడాని తెలిపారు. ఈ క్రమంలో యువతి అతడితో ప్రేమలో పడిందన్నారు. యువతితో శ్రీనివాస్ పలుమార్లు శారీరకంగా కలిసినట్లు తెలిపారు. యువతి శ్రీనివాస్‌ను పెళ్లిచేసుకోవాలని అడగడంతో అతడు నిరాకరించడంతో త్రీ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నిందితుడిపై 376, 420 సెక్షన్ల కింద సీఐ భానుప్రకాష్ కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ వివరించారు.




వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ దేవరెడ్డి



భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## ఎస్‌సి కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

**మనూర్, జూలై 2, ప్రభాతవార్త:** మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఎస్‌సి కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో రూ. 5 లక్ష లతో కమ్యూనిటీ హాల్‌ను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. అలాగే గ్రామంలో సిసి రోడ్డును నిర్మించామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి, మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు విఠల్‌రావు, సర్పంచ్ భీమా, డీలర్ మోహన్, నాయకులు శ్రీను, నర్సింలు పాల్గొన్నారు.

## దాత రాజు సహకారంతో పూర్తయిన కళ్యాణ మండపం



దాత పులిమామిడి రాజును సన్మానిస్తున్న ఆలయ కమిటీ బాధ్యులు

**సదాశివపేట, జులై 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కంబాలపల్లి గ్రామంలో పురాతన శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో కళ్యాణ మండపాన్ని బిఆర్‌ఎస్ నేత, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పులిమామిడి రాజు సహకారంతో (12లక్షలు) నిర్మాణం పనులు పూర్తి చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు కూర్చునే స్థలం లేదని, వివాహాలకు ఇబ్బందిగా ఉందని ఆలయ కమిటీ పులిమామిడి రాజు దృష్టికి తేగా వెంటనే స్పందించి 12లక్షలతో మండపాన్ని పక్షం రోజుల్లో నిర్మింపచేసి ఆలయానికి అప్పగించారు. ఆదివారం ఆలయంలో రాజు దంపతులను ఆలయ కమిటి బాధ్యులు ఘనంగా సన్మానించారు. అర్చకులు రాజు దంపతులచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపచేసి ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

## గ్రామ సుభిక్షం కోసం మైకోడ్‌లో హోమాలు



మైకోడ్ గ్రామంలో హోమాలు నిర్వహిస్తున్న భక్తులు

**మనూర్, జూన్ 2, ప్రభాతవార్త:** సకాలంలో వర్షాలు కురిసి పంటల దిగుబడి పెరిగి రైతులు సంతోషంగా ఉండాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని మండలంలోని మైకోడ్ గ్రామంలో వివేకానంద సేవ సమితి ఆధ్వర్యంలో ఆవివారం హోమం నిర్వహించారు. గ్రామంలో హోమాలు, యజ్ఞాలు, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తే గ్రామం సుభిక్షంగా ఉంటుందని పురోహితుల సూచన మేరకు గ్రామంలో హోమ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి బాధ్యులు భీమన్న, రమేష్, రేవన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నల్లపోచమ్మ ఆలయంలో భక్తుల సందడి

**మనూర్, జులై 2, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామంలో కొలువున్న శ్రీనల్లపోచమ్మ తల్లి ఆలయం ఆదివారం భక్తుతో సందడిగి మారింది. ఆదివారం సెలవు రోజు కావడంతో మండలంతో పాటు పరిసర గ్రామాలు, కర్నాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు పిల్లలతో ఆలయానికి చేరుకుని అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు. భక్తులకు ఆలయ అర్చకులు శ్రీకాంత్‌స్వామి, సిద్దుస్వామి, నాగయ్యస్వామి, రమేష్‌రెడ్డి, శ్రీకాంత్‌లు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

## సభను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధికార ప్రతినిధి నందారెడ్డి

**చిన్నశంకరంపేట, జూలై 2, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా కేంద్రంలో నేడు బిజెపి పార్టీ నిర్వహిస్తున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి నందారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం చిన్నశంకరంపేటలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్నది బిజెపినే అని, ప్రతి కార్యకర్త కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు రాజు, ఎన్ఎల్ నాగరాజు, సురేష్‌గౌడ్, దశరథం, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చిన్నశంకరంపేట, జూలై 2, ప్రభాతవార్త:** మండల పరిధి శాలిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సిద్దిరాంలు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. విషం తెలుసుకున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి అంత్యక్రియలకు ఆర్థిక సహాయాన్ని పంపగా పార్టీ నాయకులు రమేష్ వారికి అందించారు. వెంకటేశం, నర్సింలు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి పనులు పరిశీలించిన ఎంపిపి

**హుస్నాబాద్ రూరల్, జూలై 2, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మండలంలోని జిల్లలగడ్డ నుండి మీర్జాపూర్ మార్గం మధ్యలో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను ఆదివారం రోజున ఎంపిపి లకావత్ మానససుభాష్ జిల్లలగడ్డ సర్పంచ్ స్వరూపలింగానాయక్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్‌తో మాట్లాడుతూ నిర్మిస్తున్న పనిలో కాంట్రాక్టర్ నాణ్యత పాటించడంతో పాటు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.



బ్రిడ్జి పనులు పరిశీలిస్తున్న ఎంపిపి మానససుభాష్

# గజ్వేల్‌లో ఘనంగా బోనాల పండుగ

### -మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న జెడ్‌పి చైర్‌పర్సన్, ఎఫ్‌డిసి చైర్మన్

**గజ్వేల్, జులై 2 (ప్రభాతవార్త):** ఆషాడమాసాన్ని పురస్కరించుకొని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో గల మహంకాళి అమ్మవారికి ఆదివారం బోనాల మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని పలు వార్డులకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో దప్పుచప్పుళ్ళ మధ్య బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాల నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదిలా ఉండగా బోనాల పండుగను పురస్కరించుకొని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజారాధాకృష్ణశర్మ అమ్మవారికి బోనం సమర్పించారు. అలాగే ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, మాజీ హౌజింగ్ కార్పోరేషన్ చైర్మన్ భూంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి బోనాల మహోత్సవంలో పాల్గొని మహంకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, స్థానిక కౌన్సిలర్లు రజితగౌడ్, బాలమణిశ్రీనివాస్‌రెడ్డి, భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, షహనాజ్ సమీర్, బొగ్గుల సురేష్,



బోనం ఎత్తుకున్న జెడ్‌పి చైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణశర్మ

పట్టణ యూత్ అధ్యక్షుడు స్వామిచారి, సుంకరి బాల్‌కుమార్, మురళి, అఖిల్, తలకొక్కుల లక్ష్మణ్, జంగం రమేష్, కొండపోచమ్మ డైరెక్టర్ గోలి సంతోష్, ఏడెల్లి శ్రీనివాస్, కొమురవెళ్ళి శంకరయ్య, ఉమా మహేశ్వరాలయం చైర్మన్ కాల్వ శ్రీధర్‌రావు, పద్మశాలి సంఘం అధ్యక్షుడు దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి మురళి, టివైఆర్ ఫౌండేషన్ చైర్మన్ తలకొక్కుల రాజు, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్‌సి. సంతోష్, కెసిఆర్ యువసేన అధ్యక్షుడు గాడిపల్లి అనూఫ్, నర్సింలు, వసీంఖాన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సబేఇంద్రన్

## పార్టీకి బూత్ కార్యకర్తలే వెన్నుముక

**హుస్నాబాద్, జూలై 2, ప్రభాతవార్త :** పార్టీకి బూత్ స్థాయి కార్యకర్తలే వెన్నుముక అని బిజెపి అల్పకాలిక విస్తారిక్ సబే ఇంద్రన్ అన్నారు. ఆదివారం రోజున పట్టణంలోని 8,13వ బూత్‌లలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్‌బాబు ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షులు బాలు,భూక్యానాయక్‌ల అధ్యక్షతన కార్యకర్తలతో మేరా బూత్ సబ్‌సే మజ్ బూత్ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి హాజరై బూత్ స్థాయి కార్యకర్తలతో మాట్లాడుతూ బూత్ స్థాయిలో జరిగే కార్యక్రమాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రాంప్రసాద్, కుమారస్వామి, కిషోర్, అజయ్ కుమార్, నాగరాజు, తిరుపతి, లింగమూర్తి వెంకటేష్ పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన మిత్రులు

**హుస్నాబాద్, జూలై 2,ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన మిడిదొడ్డి బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుందన్న విషయం తెలుసుకున్న తన 10వ తరగతి 1996-97 పూర్వ విద్యార్థులు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. తలాకొంత జమ చేసి ఆదివారం రోజున తక్షణ సహాయంగా రూ 20వేలతో పాటు 50కిలోల బియ్యం అందజేసి ఆ కుటుంబానికి ధైర్యం నింపారు.

## క్రీడా పాఠశాలల్లో అడ్మిషన్లకు నేడు, రేపు క్రీడా పోటీలు

**అక్కన్నపేట, జూలై 2, ప్రభాతవార్త :** క్రీడా పాఠశాలల్లో 4,5వ తరగతి ప్రవేశాలకు నేడు, రేపు(సోమ, మంగళవారాల్లో) అక్కన్నపేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి మొగుళ్ళ నరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆసక్తి గల విద్యార్థులను తమ తల్లితండ్రులు వారి జనన ధృవీకరణ పత్రాలతో పోటీలకు తీసుకురావాల్సిందిగా సూచించారు. పూర్తి వివరాలకు 9441925763 నంబర్‌కు సంప్రదించాలన్నారు. అడ్మిషన్ల కొరకు నిర్వహించే పోటీలు నేడు (సోమవారం) 10 గంటలకు ప్రారంభమౌతాయన్నారు.

## శ్రీమల్లిఖార్జున స్వామికి ప్రత్యేక పూజలు

**నర్సాపూర్ రూరల్, జూలై 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో వెలసిన శ్రీకేతకి భ్రమరాంబికా సహిత మల్లిఖార్జున స్వామికి ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ పూజలు ఆలయ నిర్మాణ దాత నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వోల్దాస్ రాధా మల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి, వేద పండితులు హరి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాల మధ్య స్వామికి రుద్రాభిషేకం, నమకం, చమకం, పత్రి పూజ వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పురుషుల పొదుపు సంఘం నూతన కార్యవర్గం

**హుస్నాబాద్ టౌన్, జూలై 2, ప్రభాతవార్త :** పట్టణంలోని నాలుగవ వార్డులో బాలాజీ పురుషుల పొదుపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా నేతి రవిందర్, ఉపాధ్యక్షులుగా సత్తిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జంపయ్యయాదవ్, సహాయ కార్యదర్శిగా ముక్కెర రమేష్‌యాదవ్, కోశాధికారిగా శ్రీనివాస్‌యాదవ్, ప్రచార కార్యదర్శిగా రాజుయాదవ్, కార్యవర్గ సభ్యులుగా బాలకృష్ణ, సతీష్, అఖిల్, ప్రశాంత్‌తో పాటు సంఘం గౌరవ అధ్యక్షుబొగా జెట్టి రవి, సలహాదారులుగా చంద్రయ్యయాదవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన పాలకవర్గానికి సంఘం సభ్యులు శాలువాలతో సత్కరించారు.



నూతన అధ్యక్షున్ని సన్మానిస్తున్న దృశ్యం

## ముగిసిన మాజీ సర్పంచి నర్సింగరావు అంత్యక్రియలు

**నర్సాపూర్ రూరల్, జూలై 2, ప్రభాతవార్త:** సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచి హనుమంతు నర్సింగరావు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నగరంలోని ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మూడు రోజుల క్రితం స్వర్గస్తులైన విషయం పాఠకులకు విదితమే. కాగా నర్సింగరావు కుమారుడు విదేశాల్లో ఉన్నందున ఆయన అంత్యక్రియలు ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని ముదిరాజ్ శ్మశానవాటికలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ చంద్రాగౌడ్, మున్సిపల్ చైర్మన్ మురళియాదవ్, టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు అశోక్‌గౌడ్, బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు బిక్షపతి తదితరులు హజరయ్యారు. నర్సింగరావు పెద్ద కుమారుడు హనుమంతు వెంక రమణారావు అంత్యక్రియలను ముదిరాజ్ శ్మశానవాటికలో అశేష జన వాహిని మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు మల్లేష్‌యాదవ్, జగదీశ్వర్, శ్రీనివాస్, హబీబ్‌ఖాన్, నగేష్, ఆంజనేయులు గౌడ్, రమేష్, రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నా మాటల్ని వక్రీకరించారు

### కంట తడిపెట్టుకున్న సర్పంచ్ బండమీది బాలమణి



మాట్లాడుతున్న గ్రామ సర్పంచ్

**దుబ్బాక, జులై 2, ప్రభాతవార్త :** నాపై కక్షగట్టి నా మాటల్ని వక్రీకరించి కొంత మంది నేను మాట్లాడింది కాకుండా నేను మాట్లాడంది సోషల్‌మీడియాలో పోస్టుచేసి నా ప్రతిష్టను దెబ్బతీశారని సర్పంచ్ బండమీద బాలమణి ఆరోపించారు. ఆదివారం స్వగృహంలో ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్ది కోసం నిరంతరం పనిచేస్తున్నామని, ఎవరువచ్చినా వారితోకలసి పనిచేయడం సర్పంచిగా నా బాధ్యత అన్నారు. మండలంలోని మా గ్రామం, ఎమ్మెల్యే రఘునందన్‌రావు స్వగ్రామైన బొప్పాపూర్‌లో ఎమ్మెల్యే సొంత నిధులతో ఎల్లమ్మ గుడి నుండి అకారం లచ్చపేట్ గ్రామం మధ్యలో వరకు మట్టి రోడ్డు పొయ్యడం జరిగింది. క్రమంలో మట్టిపోసిన రోడ్డు చూసి మా గ్రామాభివృద్ది ఎమ్మెల్యే రఘునందన్ రావు కృషి చేస్తున్నారని తను మాట్లాడగా కొంత మంది బిజెపి నాయకులు కక్షగట్టి నేను మాట్లాడింది కాకుండా మాట్లాడంది సోషల్‌మీడియాలో పోస్టు చేసి నా ప్రతిష్టకు భంగం కలిగించారని ఆరోపించారు. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ది కేవలం ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డితోనే సాధ్యమని, మా రాజకీయ ప్రయాణం బిఆర్‌ఎస్ పార్టీలోనే నని, ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి వెన్నుంటామని వ్యక్త చేశారు. అమాయకురాలైన తనపై కొంతమంది బిజెపి నాయకులు కక్షగట్టారని, బిఆర్‌ఎస్ నుండి తనను తన భర్తయిన మల్లయ్యను దూరం చేయాలనే కుట్ర పన్నారని ఆరోపించారు. దీంతో గ్రామ సర్పంచ్ బాలమణి తీవ్ర మనస్థాపానికి గురైె కంటతడి పెట్టుకుంటూ ఆవేదన వ్యక్త చేశారు. లేని పోని ఆరోపణలు చేస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## కుల వృత్తులకు అండగా ప్రభుత్వం

**మహేశ్వరం, జూలై 02, (ప్రభాతవార్త) :** మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్ఎస్ రెడ్డి గార్డెన్‌లో జరిగిన గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సబితాఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఆత్మీయయ కలయికలతో సంఘం మరింత ధృడమవుతుందని పరస్పరం భావాలు పంచుకునే వేదికగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో ఒక్కో కులానికి ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తూ గౌడ కులస్తులకు కోకపేట 5 ఎకరాల్లో ఆత్మగౌరవ భవనం నిర్మిస్తున్నారన్నారు. అదేవిధంగా రైతన్నలలాగే, గౌడన్నలకు 5 లక్షల రూపాయల ప్రమా దభీమా సౌకర్యం కల్పించారన్నారు. ఎక్కడికో వెళ్లి గియకుండా, గౌడన్నలకు దగ్గరగా ఉండా లనే చెరువు కట్ట మీద ఈత చెట్లు పెట్టినట్లు, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత సొసైటీలకే ఉందన్నారు. ఆదాయం పెంచుకోవాలని మంత్రి సూచించారు. కుల వృత్తుల వారికి అండగా ఉం దాలని ముఖ్యమంంత్రి కేసీఆర్ అనేక కార్య క్రమాలు చేపడుతున్నారని అన్నారు. నాడు భ యం భయంగా ప్రభుత్వాల ఆంక్షల మధ్య కల్లు అమ్ముకునే వారని, నేడు నగరం నడి బొడ్డున నీరా కేఫ్‌లు పెట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ అండ గా ఉంటున్నారన్నారు. తుక్కుగూడ వరకు మెట్రో ఏర్పాటుతో ఈ ప్రాంతం శేరిలింగంపల్లి నియోజకవర్గం లాగే మరో హైటెక్ సిటీగా మార బోతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యు లు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శాకంబరీ దేవిగా దర్శనమిచ్చిన వనదుర్గా భవాని మాత

**పాపన్నపేట, జులై 2, ప్రభాతవార్త:** ఆషాఢమాసం రెండవ ఆదివారాన్ని పురష్కరించుకుని స్వయంభూవు శ్రీవనదుర్గా భవాని మాతను శాకంబరీ మాతగా వివిధ రకాల కూరగాయలతో అందంగా అలంకరించారు. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పిల్లా పాపలతో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరాపాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇఒ సార శ్రీనివాస్ సిబ్బంది మధుసూదన్‌రెడ్డి, రవివీర్‌కుమార్, సూర్య శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, వరుణాచారి, రాజు, యాదగిరి, శ్రీకాంత్ తగు ఏర్పాట్లు చేశారు.

**దుర్గామాతకు పల్లకి సేవ...**

వనదుర్గామాతకు పౌర్ణమిని పురస్కరించుకుని ఆదివారం రాత్రి పల్లకిసేవ నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని అలంకరించిన పల్లకిలో ప్రతిష్టించి భజనలుచేస్తూ ఊరేగింపు నిర్వహించారు.





శాకంబరీ రూపంలో పూజలు అందుకుంటున్న వనదుర్గా భవాని మాత, అమ్మ దర్శనానికి బారులుతీరిన భక్తులు



విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఆటోలతో ఎన్ఎంఆర్ యువసేన నాయకులు

## రవాణా సౌకర్యంతో ఉన్నత స్థాయి చదువులు చదువుకోవాలి

### - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్

**గుమ్మడిదల, జులై 2, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం మంబాపూర్ నుండి గుమ్మడిదల వరకు పాఠశాల విద్యార్థులకు రవాణా సౌకర్యం కోసం రెండు ఆటోలను ఏర్పాటుచేసి ఎన్ఎంఆర్ యువసేన చేత ప్రారంభించారు. ముంబాపూర్ నుంచి గుమ్మడిదలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని దృష్టికి వారి తల్లిదండ్రులు తీసుకురావడంతో ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు ముందుకు వచ్చి ఆటోలను ఏర్పాటు చేశారని వారికి నా అభినందనలు తెలియజేస్తున్నానని తెలిపారు. నా వెన్నంటి ఉండి నా ఉన్నతికి కృషి చేస్తున్న ఎన్ఎంఆర్ యువసేన సభ్యులను నా గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటానని వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారికి అండగా నిలుస్తానని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటున్న ఎన్ఎంఆర్ యువసేన సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలకు తను స్థాపించిన యువసేన నుంచి సేవా కార్యక్రమాలు అందటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మీరు ఆశీర్వదిస్తే మరింతగా చేరువై అందరికీ అందుబాటులో ఉండి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కంజర్ల శ్రీనివాస్, ఉపసర్పంచ్ దయానంద్, గుమ్మడిదల మండల ఎన్ఎంఆర్ యువసేన నాయకులు గ్యారల మల్లేష్, తుజాల్‌పూర్ వీరేశ్, జింక గోపాల్, విష్ణు, ముత్యాలు, అశోక్, దేవునిచెరువు నర్సింలు, నల్లవల్లి సురేష్, దోమడుగు నాగరాజు, శంకర్, ప్రకాష్, విజయ్, నర్సింలు, శ్రీకాంత్, ప్రశాంత్, నాగరాజు, అరుణ్, గ్రామ పెద్దలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం



ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందచేస్తున్న ఆత్మకూర్ నగేష్

**సదాశివపేట, జులై 2, ప్రభాతవార్త:** మండలంలోని కోనాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయ నిర్మాణానికి తన వంతుగా 50వేల రూపాయలను బిఆర్ఎస్ నాయకులు ఆత్మకూర్ నగేష్ ఆదివారం ఆలయ కమిటి బాధ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ నగేష్ మాట్లాడుతూ ఆలయాల మన హైందవ సంస్కృతికి చిహ్నాలు అని, వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. ఆలయ నిర్మాణానికి చేయుత అందించిన ఆత్మకూర్ నగేష్‌ను ఆలయ కమిటి బాధ్యులు అభినందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శోభారాణి సంగమేశ్వర్, రాష్ట్ర టీచర్స్ యూనియన్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్, బిఆర్ఎస్ నాయకులు మిట్టప్ప, వీర మల్లేశం, ఉప్పరి రాజు, ఈశ్వరప్ప, సంగప్ప, రియాజ్, నాగేష్, యువసే నాయకులు బక్కప్ప, ప్రసాద్‌గౌడ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారికి రూ. లక్ష 116 నగదు

### రూ.2 లక్షల పై చిలుకు వెండి పూజ పాత్రలు అందజేత



స్వామి వారికి నగదు, వెండి పూజ పాత్రలు అందిస్తున్న దంపతులు

**కొమురవెల్లి, జులై 2, ప్రభాతవార్త :** హైదారాబాద్ గాంధీనగర్‌కు చెందిన డాక్టర్ బొద్దుల రామన్ దేవిక దంపతులు మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి నిత్యాన్నదాన పథకానికి రూ. లక్ష 116, సుమారు రెండు లక్షల 75 వేల విలువ చేసే మూడు కిలలో వెండి పూజ పాత్రలు ఆదివారం స్వామి వారి సన్నిధిలో అందజేశారు. స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి అందించిన నగదుతో పాటు వెండి పాత్రలు అందజేయడంతో ఆలయ అధికారులు రశీదు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో అంజయ్య, పర్యవేక్షకులు చంద్రశేఖర్, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## జనగర్జనకు తరలిన కాంగ్రెస్ నేతలు

**హుస్నాబాద్ రూరల్, జూలై 2,ప్రభాతవార్త :** ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదివారం రోజున ఏర్పాటు చేసిన తెలంగాణ జనగర్జన కార్యక్రమానికి హుస్నాబాద్ కాంగ్రెస్ శ్రేణులు తరలివెల్లారు. వెల్లిన వారిలో ఆ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అనుమండ్ల శ్రీకాంత్‌రెడ్డి, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు బిక్యనాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మారుపాక గణేష్, సీనియర్ నాయకులు బురుగు కిష్టస్వామి, జాల రమేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.



జనగర్జనకు తరలిన కాంగ్రెస్ నాయకులు

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**ములుగు, జులై 2 (ప్రభాతవార్త):** రాజీవ్ రహదారిపై నడుచుకుంటూ వెళ్తున్న మహిళను కారు ఢీకొట్టడంతో మృతిచెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ములుగు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మామిడ్యాల ఆర్అండ్ఆర్ కాలనీకి చెందిన ఆలేటి రాజమ్మ(50) అనే మహిళ ములుగు చౌరస్తా వైపు నడుచుకుంటూ వెళ్తుండగా సిద్దిపేట నుండి హైద్రాబాద్ వైపు వెళ్తున్న టిఎస్07 జెఎన్9292 నెంబర్ గల ఆల్టో 800 కారు వెనుక నుండి ఢీకొంది. దీంతో రాజమ్మ అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలికి ముగ్గురు కూతుర్లు ఉన్నారు. మృతురాలి కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

**వర్గల్, జులై 2 (ప్రభాతవార్త):** ఉరేసుకొని మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. గౌరారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వర్గల్ గ్రామానికి చెందిన ఎండి.మోయిన్‌కు ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉండగా పెద్ద కూతురు హుస్సేన్ బీ(30)ని కొన్నేళ్ల క్రితం ఎస్‌కె.ఉస్మాన్‌తో వివాహం జరిపించారు. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొద్ది రోజుల పాటు సాఫీగా సాగిన వారి జీవితంలో ఆర్థిక సమస్యల కారణంగా గొడవలు జరిగేవి. ఈ క్రమంలో శనివారం రాత్రి 9 గంటల సమయంలో భోజనం చేసి పడుకున్నారు. రాత్రి 12.30 గంటల సమయంలో ఉస్మాన్ నిద్రలోనుండి మేల్కొని చూడగా ముస్సేన్‌బీ కనిపించలేదు. దీంతో వెతుకగా వర్గల్ శివారులోని చింతలబస్తిలో గోపాల్‌రెడ్డి వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు హుస్సేన్‌బీ చున్నీతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గమనించారు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్త చేస్తున్నట్లు గౌరారం పోలీసులు పేర్కొన్నారు.